# రూ.1080కోట్లతో గుంతలు లేని రోడ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్రంలో సుమారు 3000కిలోమీటరల్ల ఎన్‌డిబి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం: మంత్రి బిసి.జనార్దన్‌రెడ్డి**

**నంద్యాల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రంలో రూ.1080కోట్లతో గుంతలు లేని రోడ్లనిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రోడ్డు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆయన శు క్రవారం బనగానపల్లె నియోకవర్గంలోని సంజామలలో ముదిగేడు నుంచి ఎగ్గోనిమీదుగా సంజామల వరకు రూ.12.58కోట్లతో నిధులతో 6కిలోమీటర్ల రెండువరుసల నిర్మాణం పూర్తయిన ఎన్‌డిబి రహదారికి భూమి పూజచేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 2019 ఫిబ్రవరిలో నాటి టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.12.5కోట్లతో రోడ్డు మంజూరుచేసిన అంశాన్ని గుర్తు చేశారు. గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం వల్ల పనులుచేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల సమస్యను గుర్తించి మూడునెలల్లో పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టరును ఆదేశించామన్నారు. ఎన్‌డిబి కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుదృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంతో నేడు తిరిగి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. త్వరలో పేదలకు ఇళ్లపట్టాలు అందజేయడంతో పాటు రైతులకు అన్నదాసుఖీభవ, తల్లికి వందనం అమలు చేయడంతో పాటు దశల వారీగా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మేనిఫెస్టోలోని ప్రతి హామీని ఎన్ని



ఇబ్బందులున్నా అమలు చేస్తామని మంత్రి బిసి.జనార్దనరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,తెలగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద, దళితవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దామోదరం సంజీవయ్య


**- దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం**
**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి**

పేద, దళితవర్గాల అభ్యున్నతికి దామోదరం సంజీవయ్య విశేష కృషి చేశారని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి కొనియాడారు. నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లాకలెక్టరు, జెసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, దళితసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో జన్మించిన తొలిరాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేదల ప్రజల జీవనప్రమాణాల పెంపునకు ఆనాడే సంస్కరణలు అమలుకు కృషి చేసి పేద, దళితవర్గాల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారన్నారు. కర్నూలు జిల్లాలో నీటివనరుల సంరక్షణకు అప్పట్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టులకు రూపకల్పనచేసి సాగు, తాగునీటి శాశ్వత పరిష్కారం చూపించారని కలెక్టరు వివరించారు. పరిశ్రమల శాఖామంత్రిగా కార్మికుల సంక్షేమముతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించి దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్‌బాలు, కాశన్న, రమేష్‌నాయక్, బాలనాగన్న, మురళి, దళితసంఘాల నాయకులు కొమ్ముపాలెంశ్రీనివాస్, సతీష్‌కుమార్, దండువీరయ్య, చిటికెలసలోమి, సఫాయి కర్మచారకమిటీ సభ్యులు చెన్నమ్మ, మహేశ్వరమ్మ, రవికుమార్, తదితరులు పాల్గొనా న్నరు.



# అమ్మో.. కోళ్లకు రోగాలు..!





- భయపెడుతున్న..బర్డ్ ఫ్లూ..!
- భారీగా తగ్గిన కోడి మాంసం ధరలు..
- అప్రమత్తమవుతున్న అధికార యంత్రాంగం..
- అంగన్‌వాడీ కేంద్రాలకు, వసతి గృహాలకు కోడిగ్రుడ్లు సరఫరా నిలిపివేతకు చర్యలు..

"మాంసహారులైన సామాన్యులకు అందుబాటులో ఉండే మాంసం చికెన్..ఇప్పుడు చికెన్‌కు మూలకారకమైన కోళ్లకు రోగం వచ్చింది..దీంతో దీని రుచిమెరిగిన వారు తినాలంటే ఇప్పుడు భయపడుతున్నారు..కోళ్లకు వచ్చిన రోగంను బర్డ్ ఫ్లూ ఇప్పుడు రాష్ట్రష మంతటా సంచలనం సృష్టిస్తోంది..దీంతో చికెన్‌ధరలు భారీగానే తగ్గుముఖం పట్టాయి.. బర్డ్‌ఫ్లూ కర్నూలు జిల్లాకు కూడా వ్యాపించింది.. కర్నూలులోని నరసింగరావుపేటలో ఉండే కోళ్లకు ఈ బర్డ్ ఫ్లూరోగం వచ్చి కోళ్లు మృత్యువాత పడుతుండడంతో పశువైద్యులు పరీక్షలు చేసి బర్డ్ ఫ్లూగా నిర్ధారించారు..దీంతో కర్నూలు నగరంలో చికెన్ అమ్మకాలనునిలిపివేసారు.. అధికార యంత్రాంగం అప్రమత్తమై ఈ బర్డ్‌ఫ్లూ నివారణపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయినట్లు తెలుస్తోంది..దీనికి తోడు రెండు రోజులక్రితం నుండి పలుచోట్ల చికెన్ మాంసం విక్రయాలను బంద్ చేసినట్లు కూడా తెలుస్తోంది"..

**కోసిగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో బర్డ్ ఫ్లూ పడగ విప్పి కోరలు చాచి విజృంభిస్తున్నది..ఇది అంటువ్యాధి కావడంతో ఇటు జిల్లాలు, మునిసిపాలిటిలతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలను సైతం తీవ్ర ఆందోళనలతో భయకంపితులను చేస్తుంది.. గత కొద్ది రోజుల క్రితం పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల్లో వ్యాప్తిచెందిన బర్డ్‌ఫ్లూ క్రమేణ ఇతర జిల్లాలకు వ్యాపించడంతో కలకలం రేపుతోంది.. గత ఏడాది ఇదే ఫిబ్రవరి నెలలో చలి తీవ్రతను తట్టుకోలేక పెద్ద ఎత్తునకోళ్లు మృత్యువాత పడటంతో కొన్ని రోజుల పాటు వీటి విక్రయాలను నిలిపివేసారు..అయితే ఈ ఏడాది చలికాలం సీజన్‌లో ముందుస్తు జాగ్రత్త చర్యగాకోళ్లకు వ్యాక్సిన్‌లు అందించడంలో చోటుచేసుకున్న అలసత్వం వల్ల సాధారణ జాతి రకాలతో పాటు ప్రత్యేకించి పందెంకు వాడే నాటుకోళ్ల పెంపకందారులుభారీగా నష్టపోయారు.. గత వారం పది రోజులు క్రితం గోదావరి జిల్లాలో రోజుల వ్యవధిలోనే ఫౌల్ట్రీలలో ఉన్న కోళ్ల మృత్యువాత పడటంతో ప్రత్యేక ల్యాబ్‌కుశాంపిల్స్ పంపడం జరిగింది.. ఈ శాంపిల్స్‌ను పరిశీలించిన నిపుణులు బర్డ్‌ఫ్లూగా నిర్ధారించడంతో పాటు అంటువ్యాధి కావడంతో ప్రజలు అప్రమత్తంగాఉండాలని సామాజిక మాధ్యమాల ద్వారా సూచనలు చేసారు..పొరుగు రాష్ట్రమైన తెలంగాణ సైతం బర్డ్‌ఫ్లూ భయంతో ఆంధ్ర రాష్ట్రం నుంచి వచ్చే కోళ్ల దిగుమతిలోడ్ వాహనాలను వెనక్కి తిప్పి పంపడం గమనార్హం.. ఇదే క్రమంలో కొన్ని జిల్లాలో మృతి చెందిన కోళ్ల తాలూకు శాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కుపంపడంతో పాటు



మనుషుల్లోనూ బర్డ్‌ఫ్లూ లక్షణాలను గుర్తించేందుకు సర్వేలు వేగవంతం చేస్తున్నారు.. అధికారుల సూచనల మేరకు బర్డ్‌ఫ్లూతో మృత్యువాత పడిన కోళ్లను గొయ్యి తీసి పూడ్చిపెడుతున్న ఫౌల్ట్రీఫాం యాజమానులు తీవ్ర నష్టాలను మూటగట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురైనట్లు వాపోతునా న్నరు..ముఖ్యంగా బర్డ్‌ఫ్లూ వల్ల కోళ్ళ మృత్యువాత పడుతున్న నేపథ్యంలో రాష్ట్రాల నుంచి మారుమూల గ్రామీణ ప్రాంతాల వరకు

• వివరాలు 2లో

## బర్డ్ ఫ్లూపై ప్రజలు అందోళన చెందవద్దు

**- రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హస్పిటల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః**

బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజలు అందోళన చెందొద్దని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులో బర్డ్‌ఫ్లూ వ్యాధి వ్యాపించిన విషయం తెలిసిన వెంటనే మంత్రి టీజీ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రస్తుత పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. బర్డ్‌ఫ్లూతో చనిపోయిన వాటిని సక్రమంగా పూడ్చిపెట్టాల న్నారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకా లను తప్పకుండా పాటించాలని మ ంత్రి చెప్పారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. ప్రజలు సైతం బర్డ్ ఫ్లూ పై అందోళన చెందాల్సిన అవసరం లేదని తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎం.పి.డా.బైరెడ్డిశబరి



**నంద్యాల హాస్పటల్,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని జాతీయ రహదారుల పురోగతి, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల తదితర అంశాలపై చర్చించేందుకు నంద్యాల ఎం.పి. లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డాక్టర్.బైరెడ్డి శబరి సమావేశమయ్యారు. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో నంద్యాల జిల్లాలో నిర్మాణంలో ఉన్న కర్నూలు-దోర్నాల 340సి జాతీయ రహదారి నిర్మాణం, కల్వకుర్తి-నంద్యాల-జమ్ములమడుగు 167కె జాతీయ రహదారుల వెంట భూసేకరణ, రైతుల భూముల నష్టపరిహారం, రైతుల అభ్యంతరాలు, జాతీయ రహదారుల కింద అండర్ పాస్ రోడ్డు ఆలైన్‌మెంట్ మార్పులు, తదితర సమస్యలు పరిష్కారించాలని కోరుతు ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసి ఎం.పి.కోరారు.

## స్ఫూర్తిప్రదాత.. దామోదరం సంజీవ య్య

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**

ఆదర్శ ప్రాయులు, స్ఫూర్తిప్రదాత, మార్గదర్శి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కీ.శే.దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా నంద్యాల చెక్ పోస్ట్ కూడలి వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, వివిధ సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారన్నారు.. సమాజానికి స్ఫూర్తిప్రదాత అయిన దామోదరం సంజీవయ్య గారు కర్నూలు జిల్లా, పెద్దపాడు గ్రామంలో 1921వ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జన్మించడం జరిగిందన్నారు. కుల,మత,వర్గాలకు అతీతంగా దామోదరం సంజీవయ్య గారు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయులు, మార్గదర్శి అని కలెక్టర్ పేర్కొన్నారు... దామోదరం సంజీవయ్య జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు.. వారు పుట్టిన 3 రోజులకే తండ్రిని కోల్పోయి మేనమామ దగ్గర ఉండి చదువుకున్నారని, అప్పట్లో ఎలాంటి వసతులు లేనప్పటికీ ఉన్నత విద్య అభ్యసించారని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య పెద్దపాడు గ్రామంలో జన్మించి మన జిల్లాకి చెదరని ముద్ర వేశారన్నారు. గాజులదిన్నె ప్రాజెక్ట్ కు సంజీవయ్య గారు శంకుస్థాపన చేశారని, ఈ ప్రాజెక్టు వల్ల మన జిల్లాకు త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేదన్నారు. సంజీవయ్య గారు ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు పింఛన్లను కూడా అమలులోకి తీసుకొని వచ్చారని, భూమిలేని వారికి ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను నిరుపేదలకు కేటాయించారన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య మన కర్నూలు జిల్లా వాసి అవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.. వారు నీతి, నిజాయితీకి మారు పేరు అన్నారు.. రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రిగా పని చేయడంతో పాటు , అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడైన మొదటి దళిత నాయకుడు అన్నారు.. అదే విధంగా కేంద్ర మంత్రి గా కూడా పని చేశారన్నారు... ఎస్సీ, ఎస్టీ, బీసీ ల కొరకు ఎంతో కష్టపడ్డారని, ఎన్నో చట్టాలను కూడా తీసుకొచ్చారన్నారు. అటువంటి మహనీయుడి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కీ.శే.దామోదరం సంజీవయ్య గారి అన్న కొడుకు దామోదరం రామకృష్ణ కి సన్మానం చేశారు... అదే విధంగా వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు.. అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే.దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి సమర్పించి, అనంతరం కలెక్టరేట్ నుండి సి క్యాంప్ మీదుగా నంద్యాల చెక్ పోస్ట్ వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు.. కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దూరదర్శన్ డైరెక్టర్ రంగస్వామి, వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మరియు సాంఘిక సంక్షేమశాఖ జెడి తులసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపాడులో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**కర్నూలు అర్బన్, ఫి బ్రవరి 14, ప్రభాతవార్తః**

ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన మాజీ ముఖ్యమంత్రి కీ.శే.దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా పెద్దపాడులో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలసదనం హాస్టల్‌ను పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి సందర్శించి దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు ల్లు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. అనంతరం మోడల్ హైస్కూల్‌లో ముఖ్యఅతిథులుగా పాల్గొని పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో టిడిపి 36వ వార్డు ఇంచార్జి తిరుమలేశ్వర్‌రెడ్డి, పెద్దపాడు గ్రామ నాయకులు, మండల నాయకులు, సంబంధిత అధికారులు, నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మహబూబ్ షమీర్ బాష, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# చిచ్చు రేపిన.. మద్యం దుకాణం..!

**: నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం వద్దంటున్న కాలనీవాసులు**
**: నిబంధనల మేరకే అనుమతులిచ్చామంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు**





**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** నందికొట్కూరు పట్టణంలో పాతబస్టాండ్‌లో తాలుకాఫీసు రహదారిలో ఇటీవల తెరచిన మద్యం దుకాణం చిచ్చు రేపుతోంది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడం పట్ల కాలనీవాసులు భగ్గుమంటుండగా, నిబంధనల మేరకే మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇచ్చామని ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఇటీవల గీత కార్మికుల కుటుంబాల వారికి మద్యం దుకాణం కేటాయించారు. దుకాణం దక్కించు కున్న వారు పాత బస్టాండ్ లోని తాలుకాఫీసు రహదారిలో ఒక దుకాణం బాడుగకు తీసుకుని మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. కిరాణా సరుకులు విక్రయించే దుకాణం తెల్లవారేసరికి మద్యం దుకాణం కావడంతో కాలనీవాసులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో శుక్రవారం ఉదయం కాలనీవాసు లంతా కలిసి సిపిఐ నాయకులు రఘురామమూర్తి అధ్వర్యంలో భారీ ర్యాలీగా ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌కు చేరుకుని అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ నివాస ప్రాంతంలో ఉండే కిరాణ దుకాణంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో తాము అన్ని విధాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన మద్యం దుకాణానికి అతి సమీపంలో ఒక మసీదు, దేవాలయం, ప్రభుత్వ పాఠశాల ఉందన్నారు. పట్టణ ప్రజలు ఈ దేవాలయానికి వెళ్లాలంటే అందరూ ఈ రహదారి వెంటనే వెళ్లేలని, దేవాలయాలకు, మసీదుకు వెళ్లే దారిలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడమేమిటని ప్రశ్నించారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న పురాతన కోటా వీధికి చెందిన మహిళలంతా ప్రతి సోమవారం జరిగే సంతకు ఈ రహదారి వెంటనే వస్తారని, మద్యం తాగిన వారు రహదారిపై చేసే అకృత్యాలకు మహిళలు బలి కావాలా అని ప్రశ్నించారు. పగిడ్యాల మండలానికి వెళ్లే ప్రజలంతా పాతబస్టాండ్‌లో ఈ ప్రాంతంలోనే బస్సుల కోసం వేచి ఉంటారని, అలాంటి ప్రాంతంలో మద్యం దుకాణం ఎలా ఏర్పాటు చేస్తారని మండిపడ్డారు. తమ ప్రాంతంలో ఉండే మద్యం దుకాణం తీసివేయాలని ఎక్సైజ్ శాఖ సీఐ రామాంజనేయులుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై సీఐ మాట్లాడుతూ నిబంధనల ప్రకారమే మద్యం దుకాణం ఏర్పాటుకు తాము అనుమతులు ఇచ్చామన్నారు. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఉండరాదని తమకు ఎక్కడా నిబంధనల్లో పేర్కొనలేదని, కేవలం గుడి, బడి వంటి వాటికి ఎంత దూరంలో ఉండాలో అంత దూరంలోనే దుకాణం ఉందన్నారు. ప్రజలు ఇచ్చిన వినతి పత్రాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం కాలనీవాసులు రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులకు మద్యం దుకాణాన్ని తొలగించాలని కోరుతూ వినతిపత్రాలు ఇచ్చారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం.. అమలవుతుంది

**: అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నీరుగా గారుస్తున్నారు.**
**: రాజకీయ కక్ష తోనే వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు : ఆలూరు ఎమ్మెల్యే**

**చిప్పగిరి, ఫిబ్రవరి, 14, ప్రభాతవార్త**

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని, రాజ్యాంగ నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులు రాజకీయ తొత్తులుగా తయారయ్యారని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆరోపించారు. శుక్రవారం చిప్పగిరిలో ఎమ్మెల్యే నివాస గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం కక్షతోనే ఎప్పుడో రెండు సంవత్సరాలు క్రితం జరిగిన ఘటనకు బాద్యులుగా చేసి ఉదేశ్యపూర్వకంగానే వల్లభనేని వంశీని అరెస్ట్ చేయించారని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. . రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అధికారులు అమలు చేయకుండా నీరుగా అరుస్తూ,. కేవలం లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు.వీళ్ళు పరిపాలన చేయడానికి రాలేదు. కేవలం లోకేష్ పాదయాత్ర లో ఎవరు పేర్లు తమ రెడ్ బుక్ లో రాసుకున్నాడో వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారన్నారు. ఇది ఇప్పటితో ఆగదని వైసిపి నాయకులు ప్రభుత్వంపై ఎవరైతే విమర్శలు చేస్తున్నారో వారిని టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టుల ద్వారా అరెస్టులు పర్వం సాగిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్టించడానికి ఏదో ఒక సంఘటన తెరమీదకు తెస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే మా దగ్గర బడ్జెట్ లేదని మాయ మాటలు ప్రజలకు చెప్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అప్పులు ఎక్కువగా చేశారని తప్పుడు మాటలు ప్రజలకు చెప్పి ప్రజలను మోసగిస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి కూడా మేము ప్రజలతో ఎన్నుకోబడలేమని కేవలం టాంపరింగ్ జరిగినందువలనే మేము అధికారంలోకి వచ్చామని వారికి కూడా తెలుసునన్నారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చినందున, వాటిని అమలు చేయలేక వైసీపీ నాయకులను టార్గెట్ చేస్తూ వారిని ఏదో రకంగా మభ్యపెట్టి అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. అక్రమ అరెస్టులపై ఉన్న శ్రద్ధ పరిపాలనపై లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇలా నాయకులను భయపెట్టి కాలం వెలబుచ్చుతున్నారన్నారు. అధికారులు కూడా వారి మాటలు విని ఇలా అక్రమ మార్గంలో అక్రమ అరెస్టులు చేయకూడదన్నారు. ఎల్లకాలం వారు అధికారంలో ఉండరన్నారు. ఇది తెలుసుకొని అధికారులు రాజ్యాంగాన్ని అమలు చేయడం మంచిదన్నారు. ఇకనైనా ఇలాంటి అక్రమ అరెస్టులు విడిచిపెట్టి ప్రజలకు ఏది కావాలో ముఖ్యంగా మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. అందుకు దేవుడు కూడా మీకు సద్బుద్ధి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఇలాగే చేస్తే మొదటి జగన్ను చూశారు రెండో జగన్ని చూడాల్సి ఉంటుంది అది త్వరలో రాబోతుందన్నారు.



## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**: మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు**

ఆత్మకూరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ పద్మావతి హైస్కూలు నందు మాదక ద్రవ్యాల వ్యతిరేక సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాలు తీసుకుంటే జరిగే దుష్పరిణామాలు, వాటి ఫలితాలు, తలెత్తే అనర్థాలు తెలుసుకోవాలని వివరించారు. చెడు మార్గాలలో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదని వీటికి అలవాటు పడ్డా విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఆశా, ప్రధానోపాధ్యాయులు ముర్తుజావలి, సురేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులు ఐక్యంగా.. ఉండాలి

- తేదేపాతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యం
- రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆర్యవైశ్యుల సంక్షేమం కోరే నేత
- టంగుటూరి శీనయ్య నాయకత్వంలో ఆర్యవైశ్య సంఘం మరింత బలోపేతం



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** ఏ నాయకుడైతే మంచి చేస్తారో ఆ నాయకుల వెంటే ఆర్యవైశ్యులు ఉంటారని ముఖ్యంగా ఆర్యవైశ్యులు వ్యాపారాభివృద్ధితోపాటు ఇతరులకు సహకారం అందించడంలో ముందుంటారన్న సంకల్పంతో రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆర్యవైశ్యుల అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడే నాయకుడని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య గుర్తు చేశారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక టంగుటూరి శీనయ్య కార్యాలయం నందు పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ కలిసి శీనయ్యను ఘనంగా సన్మానించారు. స్థానికులు, బనగానపల్లె మండలవాసి, ఆర్యవైశ్యులతో అత్యంత సాన్నిహిత్యం, వ్యాపారాల్లో భాగస్వామ్యం కలిగిన వ్యక్తి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అని ఆర్యవైశ్యులందరూ తెలిపారు. తమతో గత కొన్ని సంవత్సరాలుగా సాన్నిహిత్యం ఉందని బీసీ జనార్దన్‌రెడ్డి కుటుంబానికి మేమంతా విధేయులుగా ఉంటామని ఆర్యవైశ్యులు చెప్పుకొచ్చారు. ఎవరైతే మంచి చేస్తారో వారికి మన వంతు సహకారం అందించాలని ఆర్థికాభివృద్ధి, వ్యాపారాభివృద్ధిలో బీసీ కుటుంబం ఎప్పటికి ముందుంటుందని టంగుటూరి శీనయ్య అన్నారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చేస్తున్న సేవ కార్యక్రమాలను ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడుతున్న టంగుటూరి శీనయ్య అని ఆర్యవైశ్యులు వివరించారు. టంగుటూరి శీనయ్య నాయకత్వంలో తేదేపా మరింత బలోపేతం చేసి ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించుకోని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అడుగు జాడల్లో నడిచేందుకు టంగుటూరి శీనయ్య బృందం ముందుంటుందన్నారు. మంత్రి వ్యాపారస్తులకు సంబంధించిన ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. తేదేపా ఆర్యవైశ్యులను గుర్తించి వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం కూడా హర్షించదగ్గ విషయమని ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం, కులదైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించి ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రావణ్ కుమార్, నాగరాజు, సాయిరామ్, కాసుల జంగంశెట్టి, బింగిమళ్ల సుబ్రహ్మణ్యం, గోపాల్‌శెట్టి, గుండా రవికుమార్, శ్రీరామ సుబ్రహ్మణ్యం, బండారు ప్రకాష్, గాధంశెట్టి వేణుగోపాల్, ఫణీంద్ర, టీచర్ నాగరాజు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మో.. కోళ్లకు రోగాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రచారం దావాలనంలా వ్యాపించింది.. దీంతో కొన్ని జిల్లాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు, గురుకులపాఠశాలలకు సరఫరా చేసే కోడిగ్రుడ్లను తాత్కాలికంగా నిలుదల చేసేందుకు అధికార యంత్రాంగం నిర్ణయించినట్లు సమాచారం.. ఇదే క్రమంలో చికెన్,గుడ్ల ధరలు ఊహించని రీతిలో గణనీయంగా తగ్గుతున్నాయి.. అయినప్పటికీ బర్డ్‌ఫ్లూ దెబ్బకు చిగురుటాకుల వణికిపోతున్న ప్రజలు సాహసించి కొనుగోలుచేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు.. ఇదిలా ఉండగా బర్డ్‌ఫ్లూ ప్రచారంతో ఎదురవుతున్న నష్టాలను అధిగమించి లాభాలను సొంతం చేసుకునేందుకు పలుప్రాంతాలకు తరలిస్తుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణకు ఎగుమతి అవుతున్న కోళ్ల సరఫరాపై తెలంగాణా ప్రభుత్వం ఆంక్షలు విధించి నిలిపివేసినట్లు తెలుస్తోంది..

## ఏబిసిడి వర్గీకరణ సాధించేంతవరకు పోరాడుదాం

: ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ

**చిప్పగిరి, ఫిబ్రవరి, 14, ప్రభాతవార్త :** ఏబిసిడి వర్గీకరణ సాధించేంతవరకు పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదలింగ మాదిగ, చిప్పగిరి మండలం అధ్యక్షుడు జీవిస్ నెట్టికంటయ్య మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కలిసి ఆలూరు నియోజకవర్గం సమస్యలు తెలియజేశారు. ఆలూరులో మాదిగలు అభివృద్ధి, మాదిగలపై జరుగుతున్న దాడులు, కుల వివక్షత, అంటరానితనం, దేవాలయం బహిష్కరణ, తోపాటు మాదిగలు మాదిగ విద్యార్థులు, మాదిగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ముందుగా మందకృష్ణ మాదిగ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ వారితో మాట్లాడుతూ, మాదిగ జాతి అభివృద్ధి కోసం ప్రాణాలైనా అర్పించి, వర్గీకరణ సాధిస్తామని ప్రతి ఒక్కరు ఐకమత్యంతో దండారా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని తెలియజేసినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ పై దృష్టి సాధించే అంశంపై కూడా చర్చించినట్లు పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణ చేస్తానని హామీ కూడా ఇచ్చినట్లు మందకృష్ణ మాదిగ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం ఎంఆర్పీఎస్ నాయకులు, చిప్పగిరి మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**కోడుమూరు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు శుక్రవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో ఎ.సి రాముడు, కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భాగ్యరత్నతో పాటు పంచాయతీ అధికారులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యరత్న మాట్లాడారు. రాష్ట్రంలో రెండవ ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టిన దళిత ఆశాజ్యోతి దామోదరం సంజీవయ్య పాలనలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తుకుచేసుకున్నారు. ఆ మహానీయుడు రాష్ట్రంలో 27 నెలల పాటు పాలన సాగించారని ఆయన హయంలో ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేశారన్నారు. పేద రైతుల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. కర్నూలు జిల్లాల్లో నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపర్చేందుకు గాజులదిన్నె ప్రాజెక్టు నిర్మాణాలకు పూనుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్, శానిటేషన్ అధికారి వెంకటేశ్వర్లు,సిబ్బంది సురేష్‌కుమార్,శ్రీనివాసులు,మల్లికార్జున,వాటర్ వర్కర్సు అంజాద్,మాధవస్వామి,శేఖర్, హరి, పారిశుద్ధ్య కార్మికులు విజయ,జేమ్స్,ఎర్రమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని బలోపేతం చేద్దాం

– బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం బనగానపల్లె పట్టణంలో బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ముందుగా బీజేపీ కార్యాలయం నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా పొట్టిశ్రీరాములు సర్కిల్‌లో పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పాతబస్టాండ్, జీఎం టాకీస్ కూడలి నుంచి పెట్రోల్‌బంకు ప్రధాన కూడలి వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి చేరుకుని కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ హిందువులు ప్రాంతీయ పార్టీలకు తొత్తులుగా వ్యవహరించకుండా సనాతన ధర్మాన్ని కాపాడే బీజేపీని బలోపేతం చేయాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశం అన్ని రంగాల్లో ముందుక వెలుతుందని ఆయన పేర్కొన్నారు. కావునా కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరు బీజేపీకి మద్దతు తెలపాలన్నారు. రానున్న రోజుల్లో దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రధాని నరేంద్ర మోడీ పాలన సాగించనున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా బనగానపల్లె నియోజకవర్గంలో బీజేపీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లింగన్న, వెంకటసుబ్బయ్య, శివకృష్ణ యాదవ్, యాదగిరి, శరత్ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ప్యాడ్, పుస్తకాలు, పెన్నులు పంపిణి

**ఆత్మకూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** విద్యార్థులు పది పరీక్షల పట్ల భయందోళన చెందకుండా మంచి ఉత్తీర్ణత సాధించాలని ఐటిడిఏ పిఓ కేవీ.శివప్రసాద్ అన్నారు. శుక్రవారం బైర్లూటిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోని రావాలన్నారు. పది పరీక్షలకు అవసరమైన ప్యాడ్, పుస్తకాలు, పెన్నులు ఉచితంగా పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈయన వెంటా ఐటిడిఏ సిబ్బంది, బైర్లూటి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం తనిఖీ

**ఆత్మకూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి పి.ముస్తాక్ అహమ్మద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బిసి బాలుర, బాలికల కళాశాల వసతి గృహాలను తనిఖీ చేయడం జరిగింది. వసతి గృహాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరగబోయో పరీక్షలను ఏ విదంగా సన్నద్ధం కావాలో విద్యార్థులకు వివరించారు. ఈయన వెంటా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్నితనికీ చేసిన డిపిఓ



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త** కోవెలకుంట్ల మేజరు పంచాయితీ పరిదిలోని ఉన్న యస్‌డబ్ల్యుపిసి కేంద్రానికి జిల్లా పంచాయితీ అదికారి షేక్ జమివుల్లా అకస్మికంగా తనికీ చేశారు. శుక్రవారము జిల్లా పంచాయితీ అదికారి షేక్ జమివుల్లా కోవెలకుంట్ల పట్టణంలో కొనసాగుతున్న యస్‌డబ్ల్యుపిసి కేంద్రానికి తనికి చేసి అక్కడ జరుగుతున్న పనులను స్వయంగా చూసి సంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా ఈఓ ప్రకాశ్ నాయుడును అబినందించారు.ఇక్కడ చేపట్టిన పనులు సవ్యంగా జరుగుతున్నాయంటే ఈఓ కృషి చాలా ఉందని అయన ప్రసంశించారు. ఈయన వెంటన ఈవో ప్రకాశ్‌నాయుడు సిబ్బంది స్వచ్చ బారత్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోండి

– కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



గూడూరు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధప్రాతిపదికనగా వెంటనే సత్వరమే చర్యలు తీసుకోవాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గూడూరు పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంకు మండల అధ్యక్షురాలు సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. ఎండలు తీవ్రం కాకముందే మండల స్థాయిలో ఉన్న అధికారులంతా తాగు నీటి ఇబ్బందులపై ఇప్పటి నుంచే అధ్యయనం చేసి వెంటనే వాటి పరిష్కారదిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతే గాక పశులకు కూడా పొలాల సమీపంలో ఉండే నీటి కుంటలల్లో నీరు నింపాలన్నారు. ఎక్కడైన తాగు నీటి ఇబ్బందులుంటే వెంటనే అలాంటి వాటి గురించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శివ నాగప్రసాద్,తాహశీల్దార్ రామాంజినేయులు,ఆర్‌డబ్ల్యుఎస్ ఎ.ఇ సన,పిఆర్ ఎ.ఇ నాగరాజు, ఆయా గ్రామాల ఎంపిటీసీలు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమాంబ జాతరపై సమన్వయ సమావేశం..

– జాతరలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి..

**కోసిగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

జిల్లాకు పశ్చిమ ప్రాంతమైన కోసిగిలో ఈనెల 17వ తేదిన జరుగుతున్న రేణుకా ఎల్లమాంబ రథోత్సవంకు సంబందించి మండల స్థాయి అధికారులసమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.. శుక్రవారం స్థానిక మేజరుగ్రామ పంచాయతీ కార్యాలయంలో మేజరు సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతనమండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు హారయ్యారు.. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దార్ రుద్రగౌడ్ మాట్లాడుతూకోసిగి మండల కేంద్రంలో సోమవారం జరుగుతున్న శ్రీ రేణుకాయల్లమ్మ రథోత్సవంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నిసదుపాయాలు కల్పించేలా అన్ని శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు.. ఈ సందర్భంగా దేవాలయం ఆవరణ మైదానంలో ఏర్పాటు చేసుకుంటున్నదుకాణాల సముదాయాలకు సంబందించి కరెంట్ సరఫరాను సక్రమంగా అందించాలని, అలాగే గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా ట్యాంకుల ద్వారానీటిని సరఫరా చేయాలని, ఇంకా కొన్ని ట్యాంకర్లను జాతరలో భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు.. ఇక వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ జాతరలో ఎవరికి అసౌకర్యం కలుగకుండా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు.. గ్రామ పంచాయతీ గానీ, గుడి అర్చకులు గానీ తమకుస్థలం కేటాయిస్తే ఈ ప్రాంతంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందిస్తామన్నారు..జాతరకు వచ్చిన భక్తులను ఆటంకం కలుగకుండా సమీపంలో ఉండే పాఠశాల మైదానంను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు ఈ సమన్వయ సమావేశంలో చర్చించారు.. అనంతరంమాజీ జెడ్‌పిటిసి జక్కనగేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతర సందర్భంగా నిర్వహిస్తున్న ఎల్లమ్మ రథోత్సవంలో పాల్గొనే రాజకీయ నాయకులను వారి వారి పార్టీల కర్యకర్తలు పూజలు చేయించుకుని అక్కడి నుండి వెళ్లిపోయేలా చూడాలన్నారు.. దీంతో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగవన్నారు..ఈ విషయంలో పోలీసు శాఖ తరుపున ఎస్ఐ తిరుమల నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణంలో భాగంగా అన్ని చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లుచెప్పారు..అంతేకాక గుడి ఆవరణంలో కూడా పోలీసు పోస్టును ఏర్పాటు చేస్తామన్నారు..ఏది ఏమైనా రేణుకా యల్లమాంబ రథోత్సవం భక్తులకు ఎలాంటిఆటంకం కలుగకుండా శాంతియుతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తహశీల్దార్ రుద్రగౌడ్ సూచించారు..ఈ సమావేశానికి రేణుకా ఎల్లమ్మఅవ్వ గుడి అర్చకులైన పూజారి మూర్తి గౌడ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించి రథోత్సవ విషయాలను అడిగి తెలుసుకున్నారను.. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తిమ్మరాజు, మేజరు గ్రామ కార్యదర్శి తిరుమలేశ్‌రెడ్డి, మాణిక్యరాజు, మాజీ సర్పంచ్‌లు ముత్తారెడ్డి, వక్రాణి వెంకటేశ్వర్లు, హోళగుంద కోసిగయ్య, తదితరులు పాల్గొనారు..

## మూడవ రోజు సాగిన గ్రామీణ క్రీడలు

**కోడుమూరు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** కోడుమూరు జాతర సందర్భంగా మన ఊరు.. మన జాతర పేరుతో మూడు రోజుల పాటు స్టీరింగ్ కమిటి నిర్వాహకులు ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామీణ క్రీడలు రసవత్తరంగా కోలాహలంగా సాగుతున్నాయి. శుక్రవారం మూడవ రోజున ఉదయం స్థానిక తేరు బజారు వీధిలో జరిగిన ముగ్గుల పోటీలకు మహిళలు పోటీ పడ్డారు. దాదాపు మూడు గంటల సాటు సాగిన ముగ్గుల పోటీలల్లో మహిళలు వేసిన ముగ్గులను చూపరులను ఎంతో ఆకుట్టుకున్నాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో రెండు రోజుల పాటు జరుగుతున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను చూసేందుకు ప్రజలు భారీగా తరలొచ్చారు. ఈ క్రీడలు సాయంత్రంతో ముగిసాయి. అదే విధంగా గత వారం రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా క్రికెట్ పోటీలు కూడా ముగిసాయి. అలాగే సాయంత్రం సంత మార్కెట్‌లో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు లింగం బాలక్రిష్ణ ప్రోత్సాహంతో నిర్వహించిన మ్యూజికల్ చైర్స్ పోటీలలు మహిళలు భారీగా పోటీ పడ్డారు. రాత్రి డ్యాన్స్.. బేబి డ్యాన్స్ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలోనే గత మూడు రోజుల పాటు ఇక్కడ జరిగిన వివిధ క్రిడలల్లో గెలుపొందిన విజేతలకు స్పాన్సర్స్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు అందిజేశారు. అలాగే నృత్య ప్రదర్శనల్లో పోటీ పడ్డ విజేతలకు కూడా ప్రోత్సాహక బహుతులను అందించారు. ఈకార్యక్రమంలో గ్రామీణ క్రీడా క్రీడల స్టీరింగ్ కమిటి నిర్వాహకులు నర్రా నాగేశ్వరరావు,ఎం. ప్రభాకర్,బలరామ్, దయకార్,ప్రతాపరెడ్డి, ఏకాంబరం, కిరణ్,గోవర్ధన్, రాజు,కందనోలు క్రిష్ణయ్య,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత దివస్‌కు ప్రతి ఒక్కరు హాజరుకావాలి

**చాగలమర్రి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఈనెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛతదివస్ కార్యక్రమానికి అధికారులు, సిబ్బంది హాజరుకావాలని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ కోరారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చాగలమర్రిలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం, మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10.30గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, వెలుగు సిబ్బంది, పొదుపుమహిళ గ్రూపు సభ్యులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరుకానట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపిడిఓ హెచ్చరించారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి




**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 14: ప్రభాతవార్త :** అంబేద్కర్ స్వచ్ఛ భారత్ రచ్చబండ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాసులు హత్యకాముఖంగా తెలియజేశారు ముందుగా అంబేద్కర్ స్వచ్ఛభారత్ రచ్చబండ నుండి ర్యాలీగా పాత బస్టాండ్ నందు ఉన్న అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఆ తరువాత ర్యాలీగా బయలుదేరి కాంగ్రెస్ ఆఫీస్ నందు ఉన్న కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలియజేశారు దామోదరం సంజీవయ్య దేశంలోని మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి గా ఎన్నుకోబడి చరిత్ర సృష్టించారని ఈయన కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో 1921 సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జన్మించి కుల మతాల వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా సేవలందించారని పుట్టిన మూడు రోజులకే తండ్రిని కోల్పోయి మేనమామ దగ్గర ఉంటూ చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించారని 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు మంత్రిగా 1956 లో ముఖ్యమంత్రిగా ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గిరి ట్రెజరర్ రంగస్వామి పై నరసింహులు టిఎన్టియుసి ప్రెసిడెంట్ టిడిపి ప్రెసిడెంట్ నాగరాజు యాదవ్ ఎస్సీ సెల్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్ రవికుమార్

## దేశానికి ఆదర్శం కీ.శే. దామోదరం సంజీవయ

**ఆస్పరి,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే.దామోదరం సంజీఈవయ్య సేవలు దేశానికి ఆదర్శమని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతు రాజకీయ నాయకులు అందరిని ఆశ్చర్యానికి గురి చేసి తన జీవితాన్ని ఆదర్శంగా తసుకునే విధంగా బ్రతికిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అయన నిజాయితికి మారుపేరు అని కొనియాడారు. అనాడే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు ఆలూరు తాలూకా కన్వీనర్ భరత్, హరి, రంగస్వామి, దినేష్,రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెలుగోడు విద్యుత్ ఉపకేంద్రం మెయింటెన్స్‌పనులు

**వెలుగోడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వెలుగోడు విద్యుత్ ఉప కేంద్ర మెయింటెన్స్ పనులు మూడవ శనివారం నిర్వహిస్తున్నట్లు ఏఈ రవీంద్రనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉప కేంద్ర మెయిటెన్స్‌లో భాగంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించాలన్నారు. విద్యుత్ అవసరాలు ఉంటే ఉదయం 9 లోపు పూర్తిచేసుకోవాలని ఆయన విద్యుత్ వినియోగదారులకు సూచించారు.

## నాటి నేతల సేవలు చిరస్మరణీయం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నాటి నేతల సేవలు చిరస్మరణీయమని క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (బాలుర) ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దివంగత దామోదర సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకొని దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో జన్మించారని రాష్ట్ర అభివృద్ధి ఎంతో కృషిచేసిన దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా వాసి కావడం మనకు గర్వకారణమన్నారు. చరిత్ర అధ్యాపకులు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షుడిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా, పలు శాఖల్లో దామోదరం సంజీవయ్య కేంద్రమంత్రి సేవలు అందించారన్నారు. వి నాగరత్న మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ముఖ్యమంత్రిగా ఎన్నికైన నేత దామోదరం సంజీవయ్య అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జె హేమంత్, ఎ సత్యనారాయణ, డా.నాగన్న, డా.మాదన్న, ఎ వెంకటస్వామి, డా.ఉమర్, మీనాక్షి, డా.వింధ్యవాసిని, డాక్టర్ సోమశేఖర్, డా.రోషన్న, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పారా మెడికల్ నర్సింగ్ కళాశాల యాజమాన్యల ఫీజుల దోపిడిని అరికట్టాలి

–ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా పారామెడికల్ నర్సింగ్ కళాశాలల యాజమాన్యలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిని అరికట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయ ఏవో అరుణ కుమారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, ఎస్ షాబిర్ బాష, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్,నగర అధ్యక్షులు అభి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజులు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసులు, ఎస్ షాబిర్ బాషలు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పారా మెడికల్ నర్సింగ్ కళాశాల యాజమాన్యాలు కనీ ్వనర్ కోట ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హులైన విద్యార్థుల నుండి కూడ కోర్సు ఫీజు కట్టాలని బలవంతం చేయడమే కాకుండా కళాశాల ఫీజు మొత్తం చెల్లిస్తేనే పరీక్ష ఫీజు కట్టడానికి అనుమతిస్తామంటూ బలవంతంగా విద్యార్థుల నుండి కోర్సు ఫీజు వసూలుచేస్తున్నారని ఇలాంటి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రికార్డులు ఇలాగేనా నిర్వహించేది..

– సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన డీఎల్డీఓ శివారెడ్డి

**రుద్రవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** సచివాలయాలకు సంబంధించిన రికార్డులను ఇలాగేనా నిర్వహించేది అని డిఎల్డీఓ శివారెడ్డి సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన రుద్రవరంలోని మూడు సచివాలయాలతో పాటు మండలంలోని నర్సాపురం, ముత్తలూరు గ్రామ సచివాలయాలను శుక్రవారం ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా సచివాలయాలకు సంబంధించిన అటెండెన్స్, మూమెంట్స్‌రిజిష్టర్‌లతో పాటు పలురికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని సచివాలయ సిబ్బందిపై మండిపడ్డారు. రికార్డుల నిర్వహణ పద్ధతి ప్రకారం సక్రమంగా నిర్వహించకుంటే శాఖపరమైన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తు అటెండెన్స్ తప్పనిసరిగా వేయాలని సిబ్బందికి సూచించామన్నారు. అలాగే హౌస్‌హోల్డ్, జియో ట్యాగ్, మిస్సింగ్ డేటా, ఎంఎస్ఎంఈ, చిల్డ్రన్స్ అధార్ సర్వే, ఈశ్రమ్ సర్వేలను వందశాతం పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయాల్లో ఉదయం 10 గంటలకే తప్పనిసరిగా సిబ్బంది బయోమెట్రిక్ వేయాలని అదేశించామన్నారు.. ఆయనతో పాటు ఇంచార్జీ ఎంపీడిఓ, ఏవో సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ షఫ్రక్‌బాబు, పంచాయితీ కార్యదర్శులు, రెవిన్యూసిబ్బంది, సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

## ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలి

– డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

– ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త;** ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం విజిబుల్ పోలీసింగ్ మరియు వాహనాల తనిఖీలో భాగంగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా వాకర్స్ వెహికల్స్ రోడ్డు మీదకు పెట్టనీయకుండా లోపల ఖాళీ స్థలంలో పెట్టిస్తూ, రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. రోడ్లపై వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలన్నారు. ఆటో డ్రైవర్లు యూనిఫాం తప్పనిసరిగా ధరించాలన్నారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగకుండా అరికట్టవచ్చన్నారు.

## మహిళా ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్

**పత్తికొండ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** కర్నూలు అమిలియా హాస్పటల్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గుర్రమ్మ అనే మహిళకు బి.పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఈ విషయం తెలిసిన పత్తికొండ డియస్పీ కార్యాలయంలో పని చేసే హాంపయ్య రక్తదానం చేసి కాపాడాడు. రక్తదానం చేసిఇ ఓ ప్రాణాన్ని కాపాడిన హాంపయ్యను డియస్పీ వెంకటరామయ్య, సి.ఐ.జయన్న అభినంధించారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర నాయకుడిగా కె రమణ కుమార్

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పిడిఎస్‌యు రాష్ట్ర నాయకుడిగా కె రమణకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలో పిడిఎస్‌యు సంస్థల విలీన సభలో నూతనంగా రాష్ట్ర కమిటీలోకి కె రమణకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు కె రమణ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సంజీవయ్య జిల్లాగా పేరు నామకరణం చేయండి

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** దివంగా మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురష్కరించుకొని కర్నూలు జిల్లాకు సంజీవయ్య జిల్లాగా పేరు నామకరణం చేయాలని రాయలసీమ మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ సమన్వయకర్త అనంతరత్నం మాదిగ జిల్లా కలెక్టర్‌కు, ఎంపీకి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరిలకు వినతిపత్రం ఇస్తు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణియమని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకొని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఆర్ఓ జునైద్, గణాంకాల అధికారి చుండి ప్రసాద్, సూపరింటెండెంట్ రామకృష్ణ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

**చాగలమర్రి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** మండలంలోని మద్దూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ప్రాథమికపాఠశాలలో నంద్యాల జాతీయ అంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. గ్రామసర్పంచ్ తనయుడు చిన్నఓబులేసు, ప్రభుత్వ వైద్యాధికారి ఇమ్రాన్‌లు అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటివైద్యనిపుణులు రమేష్, హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ఎంఎల్‌హెచ్‌పి మహబుబ్ ఉశేన్, ఏఎన్ఎం నరసమ్మ, ఆశవర్కర్లు పద్మావతి, విజయమ్మ, 104 సిబ్బంది,పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణి

### - రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధిః** కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులందరికి కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలున్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణి చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం క్రాంతినగర్‌లోని ఏపీ మోడల్ స్కూల్‌లో కంటి అద్దాల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు రాజకుమారి, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, డా.మాధవిలత, జిల్లా అంధ్వత నివారణ అధికారి డా.సిసీలియా తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడతూ ఏపీ మోడల్ స్కూల్‌లో 3961 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలున్న 44 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి చేస్తున్నామన్నారు. విద్యార్థులు ట్యాబ్, సెల్‌ఫోన్‌లు వినియోగించి కంటి చూపుకు దూరం అవుతన్నారన్నారు. ఆట పాటలు చదువుమీద ఏకాగ్రత ఉంచి చూపును రక్షించుకోవాలన్నారు. చిన్నవయసులోనే చూపు మందగించిన విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వడం బాధకరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19లక్షల 60 వేల



మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలు పంపిణి చేస్తుందన్నారు. దాదాపు 90 వేల మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్ట్ సూచించారని ఆమేరకు ప్రభుత్వం రూ.2.5 కోట్లు ఖర్చుపెట్టి కంటి సమస్యలున్న విద్యార్థులకు కంటి అద్దాలు ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ తమ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకునేందుకు విద్యార్థులు ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడకుండా ఏ మిటమిన్ గల ఆహార పదార్థాలు, ఆకుకూరలు, పప్పుదినుసులు, గుడ్లు, పాలు, పండ్లు, చేపలు సేవించాలన్నారు. కంటి చూపు మెరుగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైన్స్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని అచరించాలన్నారు. చదువుతోపాటు ఆటపాటల్లో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని పెంపొందించుకొని అన్నిపోటీ పరీక్షల్లో భాగస్వాములు అయితేనే జీవితంలో రాణించగలరన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుచెప్పిన మాటలు విని చదువు పట్ల శ్రద్ధ వహించాలని కలెక్టర్ హితువు పలికారు.

## రూ.22 కోట్ల ఉపాధి బకాయిలు విడుదల చేయాలి

**ఆస్పరి,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామ పథకంలో పెండిగ్‌లో ఉన్న రూ.22 కోట్లను వెంటనే విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, రైతు సంఘం నాయకులుఅంజనయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఏడు వారాల డబ్బులు తక్షణమే కూలీల ఖాతాలలో జమచేయాలని, జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 22 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఆస్పరి మండలంలో పనులు లేక వివిధ గ్రామాల నుండి దూర ప్రాంతాలకు వలస పోతున్నారని, అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించి వలసలు నివారించాలని, పాత పద్దతిలోనే పనులు కలిపించాలని అధికారులను కోరారు.అనంతరం ఎంపిడివో గీతావాణికి, ఏపివోకు వినతి పత్రాలు అందజేశారు.

## అడవి పందుల దాడితో...జొన్నపంట ధ్వసం

**కొత్తపల్లె, ఫి బ్రవరి 14, ప్రభాతవార్తః** అడవి పందుల దాడితో జొన్నపంట ధ్వంసం అవుతుందని పెద్ద గుమ్మడాపురం రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన నాగేశషులు రెండన్నర ఎకరాల్లో పంట సాగుచేశారు. పంట కాపుదశలో ఉంది గత రెండు రోజులుగా అడవి పందుల గుంపు పంటపై దాడిచేసి 0.50 ఎకరా మేర ధ్వంసం చేశాయని రైతు అవేదన వ్యక్తం చేశారు. ఇలాగే పంటపై దాడిచేస్తే పూర్తిస్థాయిలో నష్టం వస్తుందని రైతు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఉపాధి హామి పనుల పరిశీలన

**కర్నూలు అర్బన్, ఫి బ్రవరి 14, ప్రభాతవార్తః** సల్కాపురం, గోగులపాడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామి పనులను కల్లూరు ఎంపీడిఓ నాగశేషాచలరెడ్డి శుక్రవారం తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన వేతనదారులతో వేతనాల గురించి చర్చించి పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం సల్కాపురం గ్రామ సచివాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ, కల్లూరు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతరలో ఎలాంటి రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సిలు ఏర్పాటు చేయరాదు: ఎస్ఐ చంద్రమోహన్..

**కోసిగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** కోసిగిలో జరుగుతున్న రేణుకా ఎల్లమ్మ జాతరకు సంబందించి ఎలాంటి రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సిలు ఏర్పాటు చేయరాదని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు..ఈ నెల 17వ తేదిన కోసిగి ఎల్లమ్మ రథోత్సవంకు ఆహ్వనం పలికేలా రాజకీయ నాయకుల ఫోటోలను వేసి పెద్దపెద్ద బ్యానర్లు గానీ, ఫ్లెక్సిలకు ఎలాంటిచోటు లేదనా న్నరు.. ఇది జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమలు చేస్తున్నామన్నారు..దీనిని ఎవరైన అతిక్రమించినట్లయితే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు..అంతేకాక జాతరకు వస్తున్న భక్తులకు ఎలాంటి అవంతరాలు జరుగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుచర్యల్లో భాగంగా రథోత్సవం జరుగుతున్న మైదానంను తాము స్వాధీనం చేసుకున్నామనా న్నరు.. ఈ జాతరకు సంబందించి ఇటీవల జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటీల్ సందర్శించడం జరిగిందన్నారు.. అలాగే జాతరు బందోబస్తు కింద 150 మంది పోలీసులను ఎస్పీని కోరినట్లు తెలిపారు..కావున ఎక్కడ కూడారాజకీయపరమైన బ్యానర్లు, వాల్‌పోస్టర్లు, ఫ్లెక్సిలు ఏర్పాటు చేయరాదన్నారు..ఇందుకు రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు..ఇకట్రాఫిక్‌కు సంబందించి జాతరకు వస్తున్న వాహనాలను కోసిగి ఊరి బయటే నిలుపుదల చేసేలా ఏర్పాట్లు చేసామనా న్నరు.. ఆదోని వస్తున్న వాహనాలనుసిఐ ఆఫీసు, రైల్వే స్టేషన్ సమీపంలో పార్కింగ్, మంత్రాలయం, ఎమ్మిగనూరు వస్తున్న వాహనాలను మౌంట్ కార్మెల్ పాఠశాల సమీపంలో పార్కింగ్,హాల్వీ, ఉరుకుంద నుండి వస్తున్న వాహనాలను ఉరుకుంద ద్వారం వద్ద నిలుపుదల చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్ వివరించారు..

## తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి

**ఆత్మకూరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి అని రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు మోమిన్ మునీర్‌బాష, అధ్యక్షులు బైరాపురం రహంతుల్లా, కృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షులు బైరాపురం మహెబుబ్ బాషలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైతు సేవా సంఘం కార్యాలయంలో దామోదం సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా దామోదరం సంజీవయ్య ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టైగర్‌బాబు, ములసమడుగు నబిస, మోమిన్ జబ్బార్, ఉమర్‌అలి నిజాముద్దిన్, మారున ముర్తుజా, రాజమద్ ఇబ్రహీం, కట్టుబడి యూసుఫ్, సుబ్బరాయుడు, అర్బరుద్దిన్, సలాం, తదితరులు పాల్గొన్నారు.

## పూల్వామా అమర జవానులకు నివాళ్లులు

**ఆత్మకూరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** అమరులు అయిన జవాన్లను స్మరించుకోవాలని బైర్లూటి గూడెం మహిళ పోలీసు మైమున్నిషా అన్నారు. శుక్రవారం బైర్లూటి పాఠశాలలో విద్యార్థులతో కలసి అమరవీరులకు నివాళ్లులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయినా 40మంది వీర జావాన్ల ప్రాణా త్యాగాన్ని స్మరించుకుంటూ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 14వతేదిన బ్లాక్‌డేగా జరుపుకోవాలన్నారు. యువత వాలెంటీన్స్‌డే వంటి పాశ్చిత సంస్కృతి అలవార్చుకోరాదన్నారు. అమరులను స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పథకం పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**కర్నూలు హాస్పిటల్, ఫి బ్రవరి 14, ప్రభాతవార్తః** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనిచేసిన కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదరి గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిర్ భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు జిల్లా అయిన కర్నూలు జిల్లాలో వ్యవసాయ కూలీలు ఉపాధి లేక వలసలు వెళ్తున్నారని వలసల నివారణ కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా పనులు కల్పిస్తున్నామని ప్రభుత్వం అర్బాటాలు, గొప్పలు చెప్పుకుంటున్నాయి తప్ప ఈపథకం కింద పనిచేసిన కార్మికులక గత ఆరువారాలుగా కూలీలు రాక అనే అవస్థలు పడుతున్నారని ఆయన అవేదన వ్యక్తంచేశారు. వలసల నివారణ కోసం చర్యలు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి కేవలం కంటి తుడుపు చర్యగా ఉపాధి కల్పించారు తప్ప 45 రోజులుగా పనిచేస్తున్న కూలీలకు వేతనాలు చెల్లి ంచకపోవడం సిగ్గుచేటన్నారు.

## అమరవీరులకు నివాళులు

### - ఆలూరులో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** జమ్ము కశ్వీర్‌లో 2019 ఫిబ్రవరి 14న పాకిస్థాన్ దాడుల్లో మృతి చెందిన అమరవీరులకు శుక్రవారం ఆలూరులో మాజీ సైనికులు స్థానిక అంబేద్కర్ కూడలిలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ దేశం కోసం 40 మంది భారత సైనికులు మృత్యువాడిన ఈ రోజున బ్లాక్ డేగా యావత్ భారతదేశం మొత్తం పాటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు రంగస్వామి, వీరభద్ర గౌడ్, శ్రీనివాసులు, గోపాల్, పాండురంగప్ప, రిటైర్డ్ ఉపాధ్యాయుడు గోవిందప్ప, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి దివ్యాంగుల పాఠశాల అకస్మిక తనిఖీ

వెలుగోడు, ఫి బ్రవరి 14, ప్రభాతవార్తః

వెలుగోడు పట్టణంలోని క్రాంతి దివ్యాంగుల పాఠశాలను శుక్రవారం ఆత్మకూరు డివిజనల్ రెవిన్యూ అధికారి నాగజ్యోతి తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల రిజిష్టర్ పుస్తకాన్ని, హాస్టల్‌కు సంబంధించిన జమా ఖర్చుల బుక్స్‌ను, పాఠశాలలోని ఉపాధ్యాయుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి క్లాస్ వెళ్లి విద్యార్థులకు సంబంధించిన విజ్ఞానాన్ని పరిశీలించారు. దివ్యాంగులు సకలాంగులవలె అన్నింటిలోను ముందుండాలని అధైర్యపడకుండా ప్రతిఒక్కరు విజ్ఞాన సమపార్జనను అందుకొని అత్యున్నత స్థానాన్ని పొందాలని ఆర్డీఓ అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్, మైనార్టీ సంక్షేమశాఖ ఏడి ఫాతిమా, పాఠశాల సెక్రెటరీ జాకీర్ వుశేన్, విఆర్వో చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**దేవనకొండ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

దేవనకొండ గ్రామ పంచాయతీ ఆవరణలో దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా టిడిపి నాయకులు మలకన్న, మస్తాన్,మురళీలు మాట్లాడుతూ దామోదర్ సంజీవయ్య పేదల కోసం 1960లోనే సంక్షేమం అమలు చేసిన మొదటి ముఖ్యమంత్రి అని దూరదృష్టి కలిగి రైతు మేలు కోసం రైతుల సంక్షేమం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సాగు,తాగునీటి ప్రాజెక్టులు,దామోదర్ సంజీవయ్య సాగర్ వరదరాజుల ప్రాజెక్టు వంశధార పులిచింతల అనేకమైనటువంటి సాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేశారన్నారు. అలాగే వృద్దులు, వితంతువులకు మొట్టమొదటగా పెన్షన్ ప్రవేశపెట్టింది దామోదరం సంజీవయ్య అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ సిబ్బంది మహేష్,ఇనాయతుల్లా,సచివాలయ డిజిటల్ సహాయకులు శ్రీకాంత్,తెదేపా నాయకులు బాలు,మోదిన్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**మంత్రాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు శుక్రవారం ఎస్ఎంసి ఛైర్మన్ మద్రి నతానియేలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ముందుగా సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు పెన ్షన్ అందుతుందంటే కేవలం సంజీవయ్య పుణ్యమే అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం హంపయ్య ఉపాధ్యాయులు విఠోభారావు, ప్రసన్నకుమారి,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతుంభళంలో పారిశుద్ధ్య పనులు

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నతుంభళంలో గ్రామంలో టిడిపి నాయకులు వీరేష్‌గౌడ్ ఆద్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్బంగా శుక్రవారం వీరేష్‌గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో సచివాలయం-1సమీపంలో డ్రైనేజీ పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు గ్రామ సర్పంచ్ సహకారంతో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. తమ పంచాయతీ మజార గ్రామమైన బాపురం గ్రామంలో త్వరలో జరిగే శ్రీ గంగా భవాణి దేవి రథోత్సవం సందర్బంగా గ్రామంలో ఎస్‌సి,బిసి కాలనీల్లో కూడా పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే బాపురం గ్రామంలో ఆలయ పీఠాధిపతి బసలింగమ్మ అవ్వ ఆద్వర్యంలో జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఆలయ పెద్దలు కృషి చేస్తారన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి..!

**దేవనకొండ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చాకలి కృష్ణ,మండల ఉపాధ్యక్షులు సి బజారి,వై నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపి వ్యవసాయ కార్మిక సంఘం మండల సమితి(బికెఎంయు)ఆద్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై ఏపిడి పక్కీరప్ప మరియు ఏపిఓ రాజు నాయక్‌లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన కూలీలకు వేతనాలు ఇవ్వడంలో పాలక ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. పనిప్రదేశంలో కనీసం వసతులు కల్పించకపోవడం వల్ల ఉపాధి కూలీలు పనులకు వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. పనిప్రదేశంలో టెంట్లు,మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. 200రోజుల పనిదినాలు,రూ.500లు కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు సకాలంలో మంజూరు చేయాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు భాస్కర్,నరేష్, శంకర్,రఫీ,కోదండ, డేవిడ్,శ్రీనివాసులు,కోదండ,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మాల కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన ఆదోని డివిజన్ మాల నాయకులు..

**హోళగుంద ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** మంగళగిరిలో ఉన్న మాల కార్పొరేషన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ ను ఆదోని డివిజన్ మాల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్బంగా కర్నూలు పశ్చిమ ప్రాంతంలో మాలల వెనుకబాటుతనాన్ని వారి అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో కర్నూలు పశ్చిమ ప్రాంతంలో పర్యటించి మాలల అభివృద్ధికి కార్యచరణ రూపొందిస్తానని మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ హామీ ఇచ్చారన్నారు. నాయకులు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య నాగప్ప తర్వాత కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం లో మాలలకు అన్ని పార్టీలు అన్యాయం చేస్తున్నారని ఈసారైనా ఈ ప్రభుత్వం మాలలకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, బాలాజీ, వన్నూరప్ప, గోపాల్, మల్లికార్జున, గిరి తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత


### - మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవి శంకర్ నాయక్

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక చైతన్య హైస్కూల్, ప్రజ్ఞా హైస్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి పరీక్ష నిర్వహించారు. ఈపరీక్షల్లో ప్రథమ స్థానం జోయల్ జస్విత్ రాజు, ద్వితీయస్థానం భావన, తృతీయస్థానం నాగ మౌనికలు ఎంపికయ్యారు. వీరికి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవి శంకర్ నాయక్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని లేని సమక్షంలో వారి తల్లిదండ్రులకు శిక్ష తప్పదన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు రికార్డులు తప్పక చూపించాలని లేనియెడల వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రతి టూవీలర్ వాహనదారులు హెల్మెంట్ తప్పకుండా వాడాలని ఆయన కోరారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు, ఆర్టీఓ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలంటూ రోడ్డెక్కిన జనం

### - గంటపాటు స్తంభించిన ట్రాఫిక్ - ఆలూరు ఎస్ఐతో ప్రజా సంఘాలు వాగ్వివాదం

### - 20 రోజుల్లో రోడ్డు వేయిస్తానని ఎస్ఐ హామీతో ఆందోళన విరమించిన సీపీఎం, సీపీఐ నాయకులు



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** గత ఆరేళ్లుగా నిర్మాణ దశలో నిలిచిపోయిన జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయడంలో పాలకులు, అధికారుల నిర్లక్ష్యం తగదని సీపీఐ, సీపీఎం నాయకులు భూపేష్, రామాంజనేయులు, హనుమంతు, రంగన్న, బాషాలు మండిపడ్డారు. శుక్రవారం ఆలూరులో ప్రజలు రోడ్డెక్కి నిరసనకు దిగారు. దీంతో గంటపాటు ఆలూరు-బళ్లారి మార్గంలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ఎస్ఐ దిలీప్ కుమార్ జోక్యం చేసుకుని ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు పెడితే లా అండ్ ఆర్డర్ సమస్య ఏర్పడుతుందని ఆయన తెలిపారు. అలాగే ప్రజా సంఘాల నాయకులకు, ఎస్ఐకు వాగ్వివాదం చోటు చేసుకోవడంతో సంబంధిత అధికారులు వచ్చే వరకు ఆందోళన విరమించబోమని తేల్చిచెప్పడంతో ఆర్అండ్‌బీ అధికారులకు ఎస్ఐ ఫోన్‌చేసి సమస్యను వివరించారు. 20 రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలపడంతో వారు ఆందోళన విరమించారు. ఆందోళనకు మద్దతు ఇచ్చిన వైకుంఠం మల్లికార్జున చౌదరితోపాటు డీవైఎఫ్ఐ నాయకులు మైనా, బాషా, అంజి, లక్ష్మిరెడ్డి, రమేష్, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## రీ సర్వేతో రైతులకు ఉపయోగం - ఆర్డీవో చల్లా విశ్వనాథ్

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహసీలార్ కార్యాలయాన్ని నంద్యాల ఆర్డీవో చల్లా విశ్వనాథ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించి రీ సర్వే కార్యక్రమంలో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని ఆయన తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. అనంతరం పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే జరుగుతున్న కల్వటాల గ్రామాన్ని సందర్శించి తనిఖీ చేశారు.

## రైతులు ఆందోళన చెందవద్దు.. అందుబాటులో అవసరం మేరకు యూరియా

**వెలుగోడు, ఫి బ్రవరి 14, ప్రభాతవార్తః** వెలుగోడు మండల రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉందని ఏవో పవన్ కుమార్ అన్నారు. శు క్రవారం స్థానిక రైతు సేవా కేంద్రం మరియు వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు పంపిణి చేస్తున్న యూరియాను ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగోడు మండలంలో సాధారణ విస్తీర్ణం 9,600 ఎకరాలు ఉండగా, బీడు భూములు సైతం సాగులోకి తెచ్చి 10,560 ఎకరాలు రైతులు సాగుచేస్తున్నారు. మండలానికి కేటాయించిన ఎరువులు అవసరం మేరకు యూరియా వాడాలని అతిగా యూరియా వేసినా పంటకు తెగుళ్లు, చీడపురుగులు సోకి నష్టాలు కలుగుతాయని రైతులకు సూచించారు. ఇప్పటికే మండలానికి 1280 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు రైతుసేవా కేంద్రం, సొసైటి ద్వారా పంపిణి చేయడం జరిగిందన్నాడు. ఇంకా 110 మె ట్రిక్ టన్నుల యూరియా మండలానికి రెండు మూడు రోజుల్లో రానుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, నాగమణి, వెంకటశివుడు, సొసైటి సిఈఓ జంబులయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలపై తిరుగుబాటుకు దిగి పోరాటాల వీరుడుగా నిలిచిన మందకృష్ణ మాదిగ

### - ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ

**ఆలూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ప్రభుత్వాలపై తిరుగుబాటుకు దిగి పోరాటాల వీరుడుగా నిలిచారని ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ స్వగృహం నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ ఆద్వర్యంలో జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి నాయకులు కలిసి మందకృష్ణ మాదిగను శాలువా,పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్బంగా ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ కోసం అహర్నిషలు కృషి చేస్తూ న్యాయమైన హక్కులను తీర్చాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాలపై తిరుగుబాటుకు దిగి పోరాటాల వీరుడుగా మందకృష్ణ మాదిగ నిలిచారన్నారు. ఎస్‌సి వర్గీకరణ సాధనే ధ్యేయంగా ఇప్పటివరకు ఎలాంటి పదవులు ఆశించకుండ పోరాటం సలపిస్తున్న మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం అభినందనీయమన్నారు. మందకృష్ణ మాదిగన్న పోరాటాలకు తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ సేవలు,పోరాటాలను గుర్తించి ఇటీవలే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్‌సి వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ ప్రకటన విడుదల చేయడం హర్షణీయమన్నారు. తక్షణమే ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఎస్‌సి వర్గీకరణకు కట్టుబడి వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక ముందు కూడా ఎస్‌సి వర్గీకరణ సాధించేంతవరకు ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని మందకృష్ణ మాదిగ సూచించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి నాయకులు ఎంపిటిసి మల్లికార్జున,గంగాధర్,మహేష్, కిషోర్,ఉచ్చిరంగ,జిఎస్,నెట్టికంటయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ(మెయిన్)లో శ్రీవిజ్ఞాన్ విద్యార్థి ప్రతిభ



**నందికొట్కూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** ఈ నెల 12న విడుదల అయిన జెఈఈ (మెయిన్స్)ఫలితాల్లో నందికొట్కూరు శ్రీవిజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థి సుద్దుల మోహన్ 98.33శాతంతో మంచి ప్రతిభ కనపరిచాడని కళాశాల ప్రిన్సిపల్ మురహరి ప్రసాద్ తెలిపారు.శుక్రవారం కళాశాలలో జరిగిన అభినంధన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతు మంచి ఫలితాలు ఆధించడంలో విద్యార్థి కృషి, అధ్యాపక బృందం విశేషంగా కృషిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గాంధీనాయుడు,డైరెక్టర్ రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బర్డ్‌ఫ్లూ వ్యాధిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - పశుసంవర్ధకశాఖ డిడి వెంకటరమణ

**మంత్రాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** మండలంలోని పశుసంవర్ధకశాఖ అధికారులు బర్డ్‌ఫ్లూ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖడిడి(డిప్యూటీ డైరెక్టర్) వెంకటరమణ అన్నారు.శుక్రవారం ఆయన మండల పరిధిలోని కల్లుదేవకుంట,మంత్రాలయం,మాధవరం గ్రామాల్లో ఉన్న పశువైద్యశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాధి ఎక్కడా సోకలేదన్నారు.మండలంలోనికోళ్ళఫారాల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు.కేవలం కర్నూలులో మాత్రమే ఒకేసు నమోదైనట్లు తెలిపారు.మండంలోని బూదూరులోఉన్న కోళ్ళఫారంను ప్రతిరోజు తనిఖీ చేయాలన్నారు.అనంతరం రికార్డులు తనిఖీ చేశారు.వీరివెంట ఏడి వెంకటసుబ్బయ్య,పశువైద్యాధికారి అశోక్‌తదితరులు ఉన్నారు.

## గుమ్మరాళ్లలో డ్రైడే ఫ్రైడే నిర్వహించిన వైద్య సిబ్బంది

**దేవనకొండ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

మండలంలోని గుమ్మరాళ్ల గ్రామంలో వైద్య సిబ్బంది డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించినట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా తెలిపారు. గ్రామంలో నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిలో లారా సర్వే చేయడం జరిగిందని అలాగే ఎన్‌సిడి సర్వే నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు రంగస్వామి,మద్దిలేటిలు పాల్గొన్నారు.

## 16న ఎమ్మిగనూరులో జరిగే మాల సింహగర్జనను జయప్రదం చేయండి

### - మాలమహానాడు జిల్లా అధ్యక్షులు జి మహానంది పిలుపు

**ఆలూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

ఎమ్మిగనూరులో జరుగు మాల సింహగర్జనను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జి మహానంది పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలూరు ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు వర్గీకరణపై ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆద్వర్యంలో ఈ నెల 16వ తేదీన ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం నందు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు వల్ల దళితుల్లో ఐక్యమత్యం లోపించి చిన్నాభిన్నం అయ్యేటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. మతోన్మాద కుట్రలకు భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వాపోయారు. క్రిమిలేయర్‌ను అమలు చేస్తే రాబోయే రోజుల్లో దళితులు ఉద్యోగానికి అర్హత కోల్పోతారన్నారు. కావున ఈ క్రిమిలేయర్‌ను దళితుల ఐక్యమత్యంతో వ్యతిరేకించాలని అన్నారు. వర్గీకరణ వద్దు ఐక్యమత్యమే ముద్దు అని గుర్తిద్దామన్నారు. రాష్ట్రంలో కోటి మంది మాలలు ఉన్నారని కావున ఈ రాజకీయ పార్టీలు కూడా ఆలోచించే విధంగా మాలలు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తాలుక కన్వినర్ ఎంఎస్ భరత్,మల్లికార్జున,సురేష్,లోకేష్,మల్లేష్,రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఇళ్ల మధ్య ఉన్న స్మశాన వాటికను తొలగించాలి

### - ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** మంత్రాలయం మండల పరిధిలో చెట్నహళ్లి గ్రామంలో దళితుల ఇళ్ల మధ్య ఉన్న బిసి స్మశాన వాటికను తక్షణమే తొలగించాలని జైభీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆదాం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి డిప్యూటీ తహశీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చెట్నహళ్లి గ్రామంలో ఇరువర్గాల గొడవలకు దారి తీసిన స్మశాన వాటిక సమస్యను జిల్లా అధికారులు శాశ్వతంగా పరిష్కరించాలని లేకపోతే ఇరువర్గాలకు తరచు గొడవలు జరిగే అవకాశం ఉందన్నారు. దళితులకు గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. స్మశాన వాటికను ఇరువర్గాలకు ఇబ్బంది లేకుండ మరొక చోట ఏర్పాటు చేయాలని దళితులకు అన్యాయం జరిగితే సహించమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను నష్టపరిచిన పందులు

### - రైతులకు రూ.4లక్షల నష్టం

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంట పై పందులు దాడి చేయడంతో 11 ఎకరాల్లో సుమారు రూ.4లక్షల పంట నష్టం జరిగినట్లు రైతులు పుట్లూరు చెన్నారెడ్డి, సాగర్‌రెడ్డి, శరత్ కుమార్‌రెడ్డిలు వాపోయారు. ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ ఊరపందులు పంట పొలాల పై పెద్దఎత్తున దాడిచేసి రైతులను నష్టపరుస్తున్నాయని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసిన ఎవరు పట్టించుకోవడంలేదని కోత దశలో ఉన్న మొక్కజొన్న పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు.

## వేలం పాటలో.. రూ ఒక లక్ష 37 వేల రూపాయలు ఆదాయం

**పాణ్యం, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:**

మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి రూ ఒక లక్ష 37 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు ఈ సందర్బంగా ఆలయ ఈవో మాట్లాడుతూ కొబ్బరికాయలు పూల వ్యాపారం గాజు లు అంగళ్లు అమ్ముకునేందుకు వేలం నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటుచేయాలి

**- నంద్యాల జిల్లా రైల్వేసమస్యలు పరిష్కరించండి : నంద్యాల ఎంపి డా.బైరెడ్డిశబరి**

**నంద్యాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి**
విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటుకానున్న కొత్త రైల్వే జోన్‌లో రాయలసీమ రైల్వే ప్రాంతాలు విభజించి తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటుచేయడంతో పాటు నంద్యాల జిల్లా లోని రైల్వే సమస్యలను పరిష్కంచాలని కోరుతూ శుక్రవారం ఢిల్లీలో కేంద్రరైల్వేశాఖమంత్రి అశ్వనీవైష్ణవ్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నంద్యాల ఎంపి, లోక్‌సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ డా.బైరెడ్డిశబరి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా డా.బైరెడ్డిశబరి మాట్లాడుతూ సీమ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కావడంతో ప్రాంతీయ అసమానతలు ఉత్పన్నమయ్యే అవకాశమున్నందున నష్టం జరుగకుండ ముందుగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాయలసీమ ప్రాంత పరిధిలో ఉన్న రైల్వేస్టేషన్లు సీమ హెడ్‌క్వార్టర్లు పరిధిలో ఉండాలని, తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు రైల్వేస్టేషన్‌లో రాయలసీమలోని ప్రాంతం అయినప్పటికి ఇది తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ పరిధిలో ఉందన్నారు. కర్నూలు రైల్వేస్టేషన్‌ను గుంతకల్లు డివిజన్‌లో కలపాలన్నారు. నంద్యాల రైల్వేస్టేషన్ సీమలోని ఒక ప్రాంతమని, ఈ రైల్వేస్టేషన్ కోస్తాంధ్ర, గుంటూరు డివిజన్ పరిధిలో ఉన్నందున ఈ స్టేషన్‌ను గుంతకల్లు డివిజన్‌లో కలపాలన్నారు. తిరుపతి, కడప రైల్వేస్టేషన్లు గుంతకల్లు డివిజన్‌లో ఉన్నాయని రైల్వేమంత్రికి వివరిస్తూ మూడు రైల్వేస్టేషన్లను కలిపి కొత్తడివిజన్ తిరుపతి కేంద్రంగా రాయలసీమ రైల్వేడివిజన్ ఏర్పాటుచేసి కొత్తగా ఏర్పాటు చేయబోయే విశాఖ రైల్వేజోన్‌లో కలిపి సీమప్రాంత వాసుల న్యాయమైన డిమాండును పరిష్కరించాలన్నారు. విశాఖపట్నం-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలును నంద్యాలవరకు, విశాఖపట్నం -విజయవాడ,-తిరుపతి-కడప వరకు నడుస్తున్న రైలును గుంతకల్లు వరకు నడిపేందుకు ఇటీవల రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేశారని, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కడప, నంద్యాల మీదుగా ఈ రైలు గుంతకల్లు వరకు నడపాలని కోరారు. దీంతో నంద్యాల నుంచి తిరుపతికి సౌకర్యం కలిగి రైలు ప్రయాణీకులకు మేలు జరుగుతుందని ఎంపి కేంద్రమంత్రికి వివరించారు. నంద్యాల జిల్లా బేతంచర్ల రైల్వే స్టేషన్‌లో కరోనాకు ముందు అమరావతి, కొండవీడు రైళ్లకు స్టాఫ్ ఉండేదని, కరోనా తర్వాత బేతంచర్ల రైల్వేస్టేషన్‌లో రైళ్లు



ఆగకపోవడంతో తూర్పు వైపు గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, అన్నవరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతనెల మొదటివారంలో దక్షణమధ్య రైల్వే అధికారుల 57రైళ్లకు ఆరునెలల పాటు వేర్వేరు ప్రాంతాల్లో స్టాఫ్‌లు ఇచ్చారని ఈ ప్రతిపాదనలో బేతంచర్ల లేదని, రైలు నిలిపి సమస్యను పరిష్కరించాలన్నారు. నంద్యాలలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అవసరమైన చోట అండర్ రైల్వే బ్రిడ్జిలు ఏర్పాటుచేయాలని కేంద్రరైల్వేమంత్రికి విన్నవించారు. రైల్వేమంత్రి అశ్వనీవైష్ణవ్ వినతిపత్రంపై సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపి ధన్యవాదాలు తెలియజేశారు.

# మండ్లెం సమీపంలో.. అనుమతి లేకుండా వెంచర్..!

**: లే అవుట్లు లేకుండా హద్దులు ఏర్పాట్లు**

**: ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి**



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
ప్రజల డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని చోటామోటా రియల్టర్లు రియల్ దందాకు తెర లేపుతున్నారు. వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చడం కోసం నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అనధికార వెంచర్ల పై కఠిన చర్యలు తీసుకునే నాధుడే లేకపోవడంతో మూడు వెంచర్లు..ఆరు ప్లాట్లుగా జూపాడు బంగ్లా మండలంలోని మండ్లెం గ్రామ సమీపంలో రియల్ దందా కొనసాగుతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా అనుమతి లేని ప్లాట్లు కొనుగోలు చేసి సామాన్యులు ఇబ్బందుల్లో పడుతున్నారు. మండ్లెం గ్రామ శివారులో జాతీయ రహదారి 340సి అనుకోని వున్న భూముల క్రయ విక్రయాలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడుతుంది. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 247-బి లో సూమారు 2.05 ఎకరాల పొలాన్ని నందికొట్కూరుకు చెందిన కొంత మంది రియల్టర్లు ఎకరా భూమి సూమారు కోటి రూపాయలు చొప్పున కొనుగోలు చేశారు. పొలం యజమానికి కొంత మేర అడ్వాన్సుగా చెల్లించిన రియల్టర్లు అగ్రికల్చర్ భూమిని నాన్ అగ్రికల్చర్ భూములుగా రైతు పేరుమీదనే మార్చుకుని ఇష్టారాజ్యంగా వెంచర్ ఏర్పాటు చేసినట్లు విమర్శలు వెల్లువెతున్నాయి. వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయించే విషయమై జీఓ నెంబర్ 145 ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ జీఓ ప్రకారం ఎకరా పొలంలో వెంచర్ ఏర్పాటు చేస్తే అందులో 5 శాతం మేర స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించాలి. లేదా ఆ స్థలానికి విలువైన మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి వుంటుంది. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకున్న తరువాత ల్యాండ్ వాల్యు మూడు రెట్లు పెరుగుతుంది. అయితే రియల్టర్లు మాత్రం పెరిగిన మార్కెట్ వ్యాల్యూ ప్రకారం విక్రయించడం లేదు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నారు. అలాగే కర్నూలు రూరల్ డెవలప్‌మెంట్ అధికారుల వద్ద లే అవుట్ అప్రూవల్ తీసుకుని వెంచర్ ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుంది. తప్పని సరిగా 40 అడుగుల వెడల్పుతో బీటి రోడ్డు, సరిపడా కాల్వలు నిర్మించాల్సి వుంటుంది. విద్యుత్ స్థంభాలను అమర్చి, నీటి సరఫరా ఏర్పాటు చేయాలి. ఎలాంటి అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండికొడుతున్నా.. అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఓ వైపు ప్రభుత్వాదాయానికి గండికొటడమే కాకుండా ప్రజలను మోసం చేస్తున్న రియలర్టల పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# కానాలలో ఇళ్లపట్టాల అక్రమాలపై.. నిగ్గుతేల్చేందుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వం..!

**నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల మండలం కానాలలో అర్హులైన పేదలకే ఇళ్ల పట్టాలు ఇవ్వాని కూటమి నాయకులు పట్టుబట్టారు. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వపాలనలో ఇళ్లపట్టాల పంపిణీలో చోటుచేసుకున్న భారీ అక్రమాల కుంభకోణంపై విచారణ జరుపాలని వారు కోరుతున్నారు. కానాలలో ఎన్నివిడతల్లో ఎంతమందికి ఇళ్లపట్టాలు ఇచ్చారో తెలియజేయాలని అధికారులను అడుగుతున్నారు. హౌసింగ్ కాలనీల్లో ఎంపిక చేయబడిన అసలు లబ్దిదారుల వివరాలు ఉన్నాయా అన్నది ప్రశ్న, ఇళ్లపట్టాల పంపిణీకి అర్హులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు, గ్రామసభ తీర్మానం మేరకు లబ్దిదారుల ఎంపిక జరిగిందా, అప్పటి వైకాపా నాయకుల కనుసన్నల్లో ఇళ్లలో జాబితా తయారు చేశారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ప్రభుత్వం పట్టా ఇచ్చిన తర్వాత చనిపోతే కుటుంబ వారసులు ఆస్తిని అధికారికంగా పొందవచ్చు అయితే చనిపోయిన వారిపేర్లతో తయారైన ఇంటిపట్టాల వెనుక ఎవరున్నారు. చనిపోయిన వారి పట్టాలు ఎవరు తీసుకున్నారన్నది కూటమినాయకులు అడుగుతున్నారు. కానాలలో మూడువిడతల ఇళ్లపట్టాలను పొందిన వారి జాబితా రెవెన్యూశాఖ వద్ద ఉందా, వైకాపా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇళ్లపట్టాలలోని పేర్లు కలిగిన వ్యక్తులు అసలు గ్రామంలో ఉన్నారా, పట్టాలతో అమ్మకాలు సాగించి లక్షల వ్యాపారం చేయించినది ఎవరు, కానాల వైకాపా నాయకుల బినామీ పేర్లతో ఉన్న ప్రభుత్వ ఇళ్లపట్టాల సంఖ్య ఎంత అన్నది తెలియడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా హయాంలో ఇళ్లపట్టాల భూభాగోతాలను అనర్హులు, బినామీలతో దందా నడిపిన వైకాపా నాయకులను అక్రమాలను బహిర్గతం చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. క్షేత్రస్థాయిలో ఇళ్లపట్టలపై విచారణ చేస్తే తన బండరం భయటపడుతుందని వైకాపా వారు అమాయకప్రజలను రెచ్చగొడుతున్నారని కూటమినాయకులు ఆరోపిస్తున్నారు. కానాలలో అక్రమాల డొంక కదులుతుందని తెలిసి దొంగే దొంగ దొంగ అంటూ అమాయకులను రెచ్చగొట్టి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతున్నది ఎవరన్నది బహిర్గతం కానుంది. అర్హులైన లబ్దిదారుల ఇళ్లపట్టాలకు సమస్యలేకపోగా బినామీలతో ఇళ్లపట్టాలు సృష్టించి కాగితాలను గుప్పెట్లో పెట్టుకుని అమ్ముకుంటూ పబ్బం గడుపుకొనే నాయకుల మాటలు కానాల ప్రజలు నమ్మవద్దని వారు సూచిస్తున్నారు. కానాలలో ఇళ్లపట్టాల అక్రమ బాగోతమై సమగ్ర విచారణ జరుపాలని, పేదలబ్దిదారులకు అన్యాయం జరుగకూడదన్నది తమ అభిమతమని కూటమినాయకులు పేర్కొంటున్నారు.

# వెల్దుర్తి బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా.. 2వ వార్షికోత్సవం

**- ముఖ్యఅతిథులుగా హాజరైన కర్నూలు జిల్లా డిఇఓ శామ్యూల్‌పాల్,**



**వెల్దుర్తి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త**
వెల్దుర్తి పట్టణంలోని పి.యం.శ్రీ జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం కె.చంద్రావతి అధ్యక్షతన ఎస్.ఎం.సి ఛైర్మెన్ డి.రాజేష్ ఆధ్వర్యంలో పాఠశాల 2వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులైన కర్నూలు జిల్లా డిఇఓ శామ్యూల్‌పాల్‌తో జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్, ఎంఇఓ ఇందిర, మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ లను హెచ్‌ఎం చంద్రావతి, ఛైర్మెన్ రాజేష్‌అతిథులకు విద్యార్థినీలతో కలిసి పూలబోకెలు అందించి స్వాగతం పలికారు. ముందుగా జ్యోతిప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నృత్యగీత ప్రదర్శన, నూతన మైదానం, కబడ్డీ కోర్టును అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థినీలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వెల్దుర్తి మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న కాసాత ఆలస్యంగా ఈకార్యక్రమానికి హాజరై ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ అంశాల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు. పాఠశాల ప్రగతి నివేదికను అతిథుల ముందు ఉంచారు. మెరిట్ విద్యార్థులు, వారి తల్లులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి డిఇఓతో పాటు అతిథులు మాట్లాడారు. గురువులు చెప్పింది విని బాగా కష్టపడి శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థినీలకు వారు సూచించారు. పాఠశాలలో మౌలికవసతులు కల్పించడంలో తన వంతు సహకారం అంది స్తామని డిఇఓ ఈ సందర్భంగా అన్నారు. జిల్లా తెదేపానా యకులు సుబ్బరాయుడు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో పాఠశాలలో పలు అభివృద్ధిపనులు చేశామన్నారు. అతిథులందరికి ఛైర్మెన్‌తో కలిసి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సన్మానం చేశారు.

# బనగానపల్లె గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనం పెంపు

**- రాష్ట్ర మంత్రి బీసీ చేతుల మీదుగా పెంపు వేతనం అందజేత**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:**
బనగానపల్లె గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనం సరిపోవడంలేదని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన వారికి వేతనాలు పెంచేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే వారి వేతనాలు రూ.1000లు పెంచారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మంత్రి బీసీ క్యాంప్ కార్యాలయం నందు వేతనాల పెంపు పై మంత్రిని కలిసి పారిశుద్ధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెంచిన వేతనం రూ.1000లు మంత్రి బీసీ చేతులు మీదుగా వారికి అందజేశారు. కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న పనికి వేతనాలు సరిపోవడంలేదని తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీంతో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బనగానపల్లె గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న 92 మంది పారిశుద్ధ్య కార్మికులకు రూ.1000ల చొప్పున వేతనం ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు. అదే విధంగా ప్లాస్టిక్ రహిత బనగానపల్లె లక్ష్యంగా చేస్తున్న యుద్ధంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని మంత్రి పేర్కొన్నారు. బనగానపల్లెను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం కోసం మరింత ఉత్సాహంగా పారిశుద్ధ్య కార్మికులు పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆఈర్డీ సతీష్ కుమార్‌రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య జీవితం అందరికి స్ఫూర్తిదాయకం

**- ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకొని కర్నూలు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తామని ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. నంద్యాల చెక్‌పోస్టు సర్కిల్‌లో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే.దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య పెద్దపాడు గ్రామంలో జన్మించి రాష్ట్రంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి జిల్లాకు చెరగని ముద్ర వేశారన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టుకు సంజీవయ్య శంకుస్థాపన చేశారని ఈప్రాజెక్టు వల్ల జిల్లాకు తాగు, సాగునీరు ఇబ్బంది లేదన్నారు. భూమిలేని పేద ప్రజలకు 6 లక్షల ఎకరాల బంజరు భూములను పంపిణి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ బిసి వర్గాల కొరకు ఎంతో పాటుపడ్డారన్న ఎంపీ నాగరాజు దామోదరం సంజీవయ్య జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. అంతకు ముందు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దూరదర్శన్ డైరెక్టర్ రంగస్వామి, వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, సాంఘీక సంక్షేమశాఖ జెడి తులసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం సమాజానికి దిక్సూచిగా మారాలి

**- రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్**

**నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి**



పవిత్ర ఖురాన్ కంఠస్థం పూర్తిచేసుకున్న హాఫిజ్‌లు ఇస్లామిక్ విద్యశాస్త్రంలో ఉన్నతవిద్యను పూర్తి చేసి ముస్లిం సమాజానికి దిక్సూచిలా మారాలని రాష్ట్రమంత్రి ఎన్ఎండి. ఫరూక్ సూచించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఆల్‌పుర్ఖన్ ఈద్గాలోని మసీదు నందు షబ్ఏ భారత్ సందర్భంగా నిర్వహించిన ప్రార్థనలో మంత్రి ముస్లిం సోదరులతో మమేకమై పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ నిత్యం ధర్మోని ఏ భారత్ అనేది క్షమాపణ, ప్రార్థన, నూతన ప్రస్థానానికి మార్గదర్శకమయ్యే పవిత్రమైన రాత్రి అని అన్నారు. రాష్ట్రప్రజలందరు ఐక్యంగా, ప్రేమతోఅని విధాలుగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లింలకు అత్యంత పవిత్రమైన ఖురాన్ కంఠస్థం పూర్తిచేసిన హాఫిజ్‌లను మంత్రి సన్మానించి సమాజం కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం నంద్యాలకు చెందిన వివిధ మౌలానాలు, ముఫ్తిలు మంత్రి దృష్టికి సమస్యలను తీసుకురాగా సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి.ఫయాజ్, పట్టణ అధ్యక్షులు మానియర్ ఖలీల్, ఇస్లామిక్ విద్యావేత్తలు మౌలానాలు, హాఫిజ్‌లు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**పత్తికొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాతన కొత్తూరు గ్రామ శివారులో కొలువై వెలసిన శ్రీసుంకులమ్మ అమ్మవారిని నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ఎమ్మెల్యే 101 కొబ్బరికాయలు కొట్టి అత్యంత భక్తిశ్రద్దలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు స్థానిక టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికి ఆలయ చరిత్రను వివరించారు. అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గం ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మనోహర్ చౌదరి, కృష్ణమూర్తి చౌదరి, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వెంకటపతి, ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్, రాతన కొత్తూరు కోటేశ్వర్, పాండు, వన్నూరప్ప, సుంకన్న, ఫ్రీల్డ్ అసిస్టెంట్ శ్రీనువాసులు, దేవేంద్ర, తెలుగుయుత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నూరేళ్ల జీవితం.. గుట్కాయస్వాహా..!

**- ముప్పు ఉందని తెలిసినా బానిసలవుతున్నారు**

**- వ్యాధులు సోకడంతో నూరేళ్ల జీవితం ఒక్కసారిగా కుప్పకూలిపోతుంది**



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:**
ఆలూరు మండల ప్రాంతంలో ధుమపానికి, గుట్కా, పాన్‌లకు అధిక శాతం గ్రామీణ ప్రాంత ప్రజలు అలవాటు పడిపోయారు. దాని వల్ల వచ్చే క్యాన్సర్ వ్యాధులు ఈ ప్రాంత ప్రజలకు అధికమవుతున్నాయి. పురుషులు, మహిళలు వయోబేధం లేకుండా చాలా మంది బానిసలవుతున్నారు. గుట్కా వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగించడానికి ఉన్నతమైన రీతిలో ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నారు. యథేచ్ఛగా గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేస్తుండడం వల్ల వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అయితే పొగాకు, గుట్కా, పాన్ మసాల వాడుతున్నవారు పలు ప్రైవేట్ ఆసుపత్రులకు వస్తుండడంతో క్యాన్సర్ వ్యాధి వెలుగులోకి వస్తుంది. పొగాకు వల్ల జరిగే నష్టాలు : పొగాకు 15వ శతాబ్ధం చివర్లో పోర్చుగీసు వ్యాపారులు భారతదేశానికి పరిచయం చేశారు. అప్పటి నుండి పొగాకు గుర్తింపు స్థాయిలో వాడకం జరుగుతుంది. పొగాకు మొదట్లో తాగడానికి వాడేవారు. తరువాత నమలడం, దాని తరువాత పళ్ల మీద, చిగుళ్లు పెదువులకు మధ్యలో ఉంచుకునేవారు. తాగి నమిలే పొగాకులో ఆల్కైడ్ నికోటిన్ మత్తు కలిగించేవి ప్రధాన కారకాలుగా ఉన్నాయి. ఇవి టాక్సిన్ క్యాన్సర్ కణాలను కలిగి ఉంటాయి. పొగాకు వాడడంలో ప్రధాన కారణాల్లో దేశంలోనే ఒక్కో విధానంలో పొగాకు తీసుకునేందుకు అలవాటు పడ్డారు. అందులో 48శాతం మంది ఛాతీకి సంబంధించిన ఇబ్బందులు ఉండడం వల్ల పొగాకును నాజుగ్గా తినడం ఒకటైతే మరో 52శాతం మంది మానసిక ఇబ్బందులతో ఇతరేతర ఇబ్బందులతో తీసుకోవడం జరుగుతుదంది. పాన్ వల్ల కలిగే నష్టాలు : పాన్‌లోని నోటి ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావం చూపే శక్తివంతమైన నైట్రోజన్ లిండ్స్ అనే క్యాన్సర్ కారక రసాయనలు ఉంటాయి. సబ్‌కిన్స్, హైట్రోసిస్ అనే నోటికారక వ్యాధికి గురిచేస్తుంది. దాని వల్ల చెంప భాగంలోని రక్తనాళాలు పూడుకుపోయి స్థితిస్థాపక గుణం కోల్పోతుంది. దాంతో నోట్లో గాలి ఉండదు. మసాలాలు, ఉప్పు, పులుసు తీసుకున్నప్పుడు వ్యాధిగ్రస్తులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుంది. అంతేకాక గుట్కాకు క్యాన్సర్ సంబంధించిన పదార్థాలే అధికంగా ఉండడం వల్లే చెంప భాగంలో రంధ్రాలు పడడం జరుగుతుంది. అయితే దీన్నింతటికి ప్రధాన కారణం ఆలూరులో ఉన్నటువంటి ప్రధాన కిరాణ షాపుల్లో రూరల్ ప్రాంతాలకు రాత్రి సమయంలో గుట్కాలు తరలిస్తున్నారు. అయితే గతంలో ఈ షాప్‌ల పై కొత్తగా వచ్చిన ఎస్ఐ దిలీప్ కుమార్ దాడులు చేసి వాటిలో ఉన్నటువంటి సరుకును సీజ్‌చేసి ఇలాంటివి మున్ముందు జరగకుండా చూసుకోవాలని షాప్ యజమానులను హెచ్చరించారు. అయితే వారి బుద్ధి మాత్రం కుక్కతోక వంకర మాదిరిగానే తయారైందని చెప్పుకోవచ్చు. అయితే గ్రామాల్లో సిగరెట్లు, ఇతర కిరాణ సరుకుల కోసం వచ్చిన వ్యాపారస్థులకు వీటిని తీసుకుంటేనే మిగతా సరుకులు ఇస్తామని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో వారు తీసుకోక తప్పడంలేదని గ్రామాల్లోని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్**



**నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లాగా మారిన సందర్భంగా ప్రభుత్వ జవహర్ నవోదయ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రనతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్ విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. శుక్రవారం నంద్యాలలోని కల్పనా సెంటర్‌లోని మంత్రి స్వగృహంలో పాఠశాలల అభివృద్ధిపై విద్యాశాఖ అధికారులతో ఎన్ఎండి.ఫరూక్ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ కొత్త విద్యాలయాల ఏర్పాటును రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకువెళ్లి మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. నంద్యాలలో పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపామని, మంజూరు అయిన వెంటనే పనులను ప్రారంభించి పూర్తిచేస్తామన్నారు. గోస్పాడు మండలం, నంద్యాల మండలంలలో కొన్ని పాటశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. పెండింగ్ పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలను విద్యాశాఖకు పంపామన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ప్రేమంత్‌కుమార్, అస్మద్దీన్, బ్రహ్మంనాయక్, జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆళ్లగడ్డలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక శనివారం స్థానిక టిడ్కో గృహ సముదాయంలో నిర్వహిస్తున్నారు. ఈప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొంటారని ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈకార్యక్రమం కొనసాగుతుందని స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది తెలియజేశారు.

# అక్రమ నిర్మాణాలు తొలగింపు

**- తీరనున్న ట్రాఫిక్ సమస్య**

**- దుకాణాదారులు సహకరించాలి**

**-తహశీల్దార్, ఎంపీడిఓ**



**పాములపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
పాములపాడు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకొని ట్రాఫిక్ సమస్య అక్రమ నిర్మాణాల తొలగింపుతో ఓ కొలిక్కి వచ్చింది. శుక్రవారం తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్‌లు పోలీస్ ఫోర్స్‌తో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో రహదారులకిరువైపు అక్రమ నిర్మాణాలను తొలగింపు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల క్రితమే దుకాణాదారులందరికి నోటీసులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రధాన రహదారిలో వ్యాపారాలు, దుకాణాల ముందు సిమెంటు నిర్మాణాలు, రేకులు వేయడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమయిందని చెప్పారు. వాహన రద్దీ, ప్రయాణికులకు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల నుండి సమస్యపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. దుకాణాదారుల యజమానులు తొలగింపుకు సహకరించాలని సూచించారు. మళ్లీ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ హెచ్చరికతో దుకాణాదారులు రేకులు తొలగించారు. రోడ్డుపై ఉన్న నిర్మాణాలను జేసిబి ద్వారా తొలగింపు చర్యలు చేపట్టారు. ఇక నుంచి ఇరుకు రహదారి కాకుండా విశాలమైన రహదారి ఏర్పడుతుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై వ్యాపారం చేసుకుంటున్న చిరువ్యాపారులు జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి వెంట ఈఓపిఆర్డీ రంగనాయక్, పంచాయితీ కార్యదర్శి నాగశేషులు, విఆర్ఓలు శివన్న, ముర్తుజావలి, పోలీస్ సిబ్బంది ఖాజా, టైవేశ్వర్, సర్వేయర్ పక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.